




# ప్రజాజ్యోతి

గురువారం 18 ఏప్రిల్ 2024 ఖమ్మం


# వాడవాడల శ్రీరామ నవమి





**వైరా, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ):** వైరా, కొనిజర్ల, ఏనుకూరు మండలాల్లో వాడవాడల శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరా మండలం గొల్లపూడి గ్రామ సమీపంలోని శ్రీ పులికొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీ సీతా రాముల కళ్యాణానికి వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలోని మండపంలో స్వామి వారి కల్యాణాన్ని ఎండోమెంట్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం జాతరను తలపించింది శ్రీరామనవమి సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలు తమ గోవులు ఎద్దులు గొర్రెలను దేవాలయ ప్రాంగణం చుట్టూ తిప్పి పూజలు నిర్వహించారు అనంతరం భక్తుల సహకా రంతో కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు దాంతోపాటు వైరా కొనిజర్ల ఏనుకూరు మండలాల్లోని వాడవాడలా సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.పులికొండ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద్ రావు తనయుడు వినయ్ రావు వైరా మండలం గొల్లపూడి గ్రామం పులికొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తనయుడు తాండ్ర వినయ్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో



పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు కోసూరి గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి దోసపాటి కళ్యాణ్ రావు, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.**

చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు "అభిజిత్ముహూర్తంలో" శ్రీరామచంద్రమూర్తి దశరథుని కుమారునిగా జన్మించినట్లు వాల్మీకి రామాయణం తెలుపుతున్నది, అందువల్ల ఈ పుణ్యదినమును మనం అనాదిగా "శ్రీరామనవమి" పండుగగా జరుపుకుంటున్నాము!






## స్వామి వారికి పచ్చల హారం బహుకరించిన మాజీ మంత్రి పువ్వాడ.

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.**

హిందువుల ఆరాధ్యదైవం సీతారాముల కళ్యాణ మహోత్సవ పర్వదినం.. శ్రీరామనవమి సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ప్రజలందరికీ "శ్రీరామనవమి" శు భాకాంక్షలు తెలియజేశారు.స్వామి వారి కళ్యాణానికి పురస్కరించుకుని భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారికి పువ్వాడ అజయ్ కుమార్ గారు స్వర్ణంతో పొదిగిన పచ్చలహారం ను బహుకరించారు.ఆయా హారం ను ఆయన తనయుడు %ణతీ%.పువ్వాడ నయన్ రాజ్ బుధవారం ఆలయంలో స్వయంగా స్వామి వారికి సమర్పించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని పువ్వాడ కొనియాడారు. అన్యోన్య దాంపత్యానికి పుణ్యదంపతులైన సీతారాములు ఆదర్శప్రాయులన్నారు. ఆ సీతారాముల కరుణకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని భద్రాద్రి సీతారామచంద్రులను పువ్వాడ అజయ్ కుమార్ గారు ప్రార్థించారు.




## వాడవాడల శ్రీరామ నవమి

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం తిరుమలాయపాలెం గ్రామంలో శ్రీరామనవమి కళ్యాణోత్సవం బుర్ర సుందరాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో మద్దినేని సత్యనారాయణ, యోగేశ్వరి దంపతులు, చిర్ర సాయి, చందన దంపతులు పీటల మీద కూర్చుని కళ్యాణోత్సవం జరిపారు. తిరుమలాయపాలెం మండలంలో ని కొక్కిరేణి దమ్మాయిగూడెం, పిండిప్రోలు ఎర్రగడ్డ బీరోలు కాకరవాయి సుబ్లేడు పలు గ్రామాలలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీతారాముల చల్లని చూపు నియోజకవర్గ ప్రజల ఇంట ప్రసరించాలని ఆయన అన్నారు. త్రేతాయుగం నాటి రామరాజ్యం గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటున్నామంటే దానికి కారణం శ్రీరాముని పాలన అని శివరామకృష్ణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులతో ఉన్న రామరాజ్యంపాలన సీఎం రేవంత్ రెడ్డి అందిస్తాడని ఆయన తెలిపారు. సీతారాముల దయతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కుసు అప్పారావు, సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, కూసు వెంకటేశ్వర్లు, కూసు రాజేష్, ఉన్నం రాజా, పోలే పొంగు వెంకటేశ్వర్లు, చీమ లక్ష్మయ్య, సిరి గద్దె ఉపేందర్, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, తాటికొండ కిరణ్, తురక సురేష్, ఆకు వెంకటేశ్వర్లు, దూదిమెట్ల వెంకట్, బానోత్ ప్రసాద్, మాజీ సర్పంచులు బానోత్ పంతులు నాయక్, బానోత్ రంగా, జర్పుల సీతారాములు, జరుపుల సేవా భాను రమేష్, గోపోజి పిచ్చయ్య, పప్పుల ప్రసాద్, మెట్టు శ్రీను, మెట్టు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.** లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొన వచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడ కూడా అందలేదనే ఫిర్యాదులు రావద్దని అన్నారు. ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని , ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పోటి చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంత వరకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ జరగాలని, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణపై ప్రతిరోజు నివేదికలను సమర్పించాలని, ప్రతి రోజు దాఖలైన నామినేషన్ అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులతో మాట్లాడుతూ, నామినేషన్లు దాఖలు సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థి ప్రతిజ్ఞ రిటర్నింగ్ అధికారి ముందు చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతిరోజు నమోదు అవుతున్న నామినేషన్లు సెట్ల వారీగా సమాచారం పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థుల ప్రవేశం, హెల్ప్ డెస్క్, హెల్ప్ డెస్క్ వద్ద సదుపాయాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఏర్పాట్లను తనిఖీ చేశారు. అభ్యర్థి ప్రవేశం నుండి, డిపాజిట్ స్వీకరణ, నామినేషన్ ప్రీ వేరిఫికేషన్, అన్ని దశలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, మీనన్, సత్యనారాయణ, రాంబాబు, అధికారులు తదితరులు వున్నారు.

## ముత్తారంలో వైభవంగా రాములోరి కళ్యాణం.

**ముదిగొండ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)**



మండల పరిధిలో ముత్తారం సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు బోర్రా వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు.భద్రాచలంలో రాములోరి కళ్యాణం ఉదయం జరగగా చిన్న భద్రాద్రిగా పిలవబడే ముత్తారం సీతారామచంద్రస్వామి ఆలయంలో సాయం సంధ్య వేళలో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం విశేషం.స్వామివారికి పట్టువస్త్రాలు,తలంబ్రాలు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి తలపై ఎత్తుకొని వచ్చి ఆలయ అర్చకులకు అందజేశారు. శ్రీరాముని కళ్యాణంకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,భక్తులు అధికసంఖ్యలో హాజరై కనుల విందుగా తిలకించారు.ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 21 వరకు జరగనున్నాయి, ఈకార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఎంపీటీసీ సభ్యురాలు దమ్మాలపాటి సరస్వతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,సొసైటీ డైరెక్టర్ వనం ప్రదీప్త,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల అజయ్,పసుపులేటి దేవేంద్రం, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమత,ఈవో నారాయణచార్యులు గ్రామ మాజీ సర్పంచ్ తాళ్ల నాగయ్య,యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**పులికొండ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద్ రావు తనయుడు వినయ్ రావు**



## పీటలపై కూర్చున్న నర్వనేని లక్ష్మణరావు దంపతులు

**తల్లాడ, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని పినపాక గ్రామంలో కోదండ రామాలయం లో శ్రీరామనవమి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నర్వనేని లక్ష్మణ్ రావు దంపతులు పీటలపై కూర్చున్నారు. రాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలాంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై శ్రీరాముని కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలను స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాసరావు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, కళ్యాణాన్ని దగ్గరుండి వీక్షించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ ప్రాంతాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# మండలంలో వైభవంగా రాములోరి కళ్యాణం



**కారేపల్లి, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి**
శ్రీ రామనవమిని పురస్కరించుకొని బుధవారం వైభవంగా సీతారాముల వారి కళ్యాణం కార్యక్రమాలు జరిగాయి. సింగరేణి మండల వ్యాప్తంగా వివిధ ఆలయాలను రంగురంగుల దీప కాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనేక ఆలయాలతో పాటు పలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో సైతం భక్తులు రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ని శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో చిన్ని శ్రీనివాసరావు లక్ష్మి కుమారి దంపతులు పీటల మీద కూర్చొని కళ్యాణ క్రతువు నిర్వహించారు. అదేవిధంగా కారేపల్లి బీసీ కాలనీలోని సాయిబాబా ఆలయంలో చౌడవరపు రమేష్ కవిత, మైలవరపు సాయి భరత్ లావణ్య, ఆమంచి బిక్షపతి సునంద, జంగా వెంకటేశ్వర్లు స్వరూపారాణి, సినిమా హాల్ సెంటర్లో అశోక్ బూబ్ జయశ్రీ, శ్రీనివాసరావు దంపతులు పీటల పైన కూర్చొని సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని జరిపించారు. కాగా స్థానిక సినిమా హాల్ సెంటర్లో ఇల్లందుకు చెందిన వైష్ణవి మిల్క్ యజమాని మురళీధర్ భూతాడ అండ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, కారేపల్లి సిఐ బి తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం ప్రారంభించారు. భిక్యా తండా రామాలయంలో వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

## సందర్భంగా పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ వద్దిరాజు మరియు నామ నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీరామ నవమి సందర్భంగా లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ఖమ్మం నగరంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.
ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధులతో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మొట్టమొదట వారు బురహాన్ పురంలోని శ్రీభక్తాంజనేయ ఆలయాన్ని సందర్శించి సీతారాముల కళ్యాణాన్ని తిలకించి కొబ్బరికాయ కొట్టి అర్చకుల నుంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆ తర్వాత ఎన్ఎస్పీ క్యాంపులో కొలువైన సీతారామాంజనేయ స్వామి ఆలయ సందర్శించి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారిని శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఇందిరానగర్ సీతారామచంద్ర స్వామి పర్ణశాలలో కళ్యాణోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అటు తర్వాత ఎంపీలు వద్దిరాజు, నామ, ఎమ్మెల్సీ మధులు తెలుగుదేశం కార్యాలయం పక్కన ఉన్న సీతారామాంజనేయ స్వామి,ఇల్లందు క్రాస్ రోడ్స్ లక్కారం చెర్వు సమీపాన ఉన్న పవనసుత జలాంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు,అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆ తర్వాత వారు గాంధీ చౌక్ లో ప్రముఖ వ్యాపారవేత్త,వరప్రధాత షిర్డీ సాయి మందిర్ ఛైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలకు హాజరయ్యారు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలు పలుకుతుండగా వెంకటేశ్వరరావు వారిని శాలువాలతో సత్కరించారు, మిఠాయి తినిపించారు.ఆ తర్వాత కాల్వొడ్డులో నెలకొన్న గుంటి మల్లేశ్వర స్వామిని ఎంపీలు వద్దిరాజు, నామ, ఎమ్మెల్సీ తాతా మధులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారి వెంట తాళ్లూరి జీవన్ కుమార్, శీలం శెట్టి వీరభద్రం తదితర ప్రముఖులు ఉన్నారు.

## గేటు కారేపల్లి లో ఘనంగా సీతారాముల కళ్యాణం.

**కారేపల్లి, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి:**



సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు గేటు కారేపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారము శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని గేటు కారేపల్లి లో నవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం తోటకూర పిచ్చయ్య సత్యవతి దంపతులు కళ్యాణపు తంతును నిర్వహించారు. ఈ కళ్యాణపు కార్యక్రమం పూజారి వలివేటి సురేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు బెల్లం పానకంతో పాటు మహా అన్నదానం నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను కోలాట బృందం తో గ్రామ పురవీధులలో ఊరేగింపు నుత్యాలతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

## సీతారామచంద్రస్వామి వారి కళ్యాణమహోత్సవ వేడుకలు

**ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.**



ఖమ్మం గాంధీచౌక్ కిరాణం %డ% జాగిరి మర్చంట్స్ అసోసియేషన్ కమిటి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి 77వ వార్షిక కళ్యాణ మహోత్సవముల వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీలు నామనాగేశ్వరరావు , గాయత్రి రవి , ఎమ్మెల్సీ తాటా మధు లు పాల్గొన్నారు . అనంతరం వచ్చిన అతిథులను గౌరవ అధ్యక్షులు వేములపల్లి వెంకటేశ్వరరావు , ప్రెసిడెంట్ వేములపల్లి నగేష్ , సెక్రటరీ వజ్రపు రాంమోహన్ రావు , వైస్ ప్రెసిడెంట్స్ తెల్లాకుల సాంబశివరావు (సంజయ్) , యీగా ఉమాపూర్ణచందర్ రావు , జయింట్ సెక్రటరీస్ ఆత్మకూరి నవీన్ (నాని) , నోముల శ్రీనివాసరావు , ట్రెజరర్ అర్వపల్లి నవీన్ కుమార్ లు శాలవలతో ఘనంగా సత్కరించరు . కళ్యాణం అనంతరం మహా అన్నదానం కార్యక్రమమును నిర్వహించారు. సుమారుగా 7000 పైచిలుకు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు .

## చింతల నారాయణను పరామర్శించిన కొమ్మినేని, పొన్నం..

**తల్లాడ, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది చింతల నారాయణ అనారోగ్యానికి గురై హాస్పటల్ లో చికిత్స పొంది స్వగృహానికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు (కెవి), పొన్నం కృష్ణయ్య బుధవారం ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, సూదా హనుమంతరావు, రమేష్, చింతల నరేష్, దారా ఆనందరావు, తదితరులు ఉన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.**
శ్రీ.శ్రీ.శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం శ్రీ సిటీ లో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాములు పవిత్రబంధ మైన సీతారాముల ఆశీస్సులు అందరికీ ఉండాలని సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలని ఆ దివ్య మూర్తులను ప్రార్థించిన మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు. అనంతరం శ్రీ సిటీలోనే రామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,చెరువు బజార్ లోనే శ్రీ అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి,ట్రంకు రోడ్డు లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి గుడి దగ్గర సీతారామ కళ్యాణాన్ని తిలకించి భక్తులతో ఆశీర్వాదాలకు తీసుకొని, టీఎన్జీవో స్ ఫంక్షన్ హాల్ పక్కన రామాలయంలో పూజలు నిర్వహించి శ్రీ సిటీ రామాలయంలో కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి బస్ డిపో రోడ్ లోని మోర్ సూపర్ మార్కెట్ దగ్గర ఆంజనేయస్వామి గుడిలో సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని,శ్రీనివాస నగర్ అయ్యప్ప గుడి స్వామి దగ్గర బేస్త బజార్లో సీతారామ కళ్యాణం లో పాల్గొని భక్తులకు శుభాభినందనలు తెలియజేశారు....
పాల్గొన్న ముఖ్య నాయకులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గ ప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరావు సాదు రమేష్ రెడ్డి, బాలగంగాధర్ తిలక్, మిక్కిలినేని నరేందర్,గరికపాటి వెంకట్రావు,నున్న రత్నా రావు,బండి జగదీష్,కమతం రామకృష్ణ,పాలేపు వెంకట రమణ ,పాలకుర్తి నాగేశ్వరరావు, బాణాల లక్ష్మణ్,మందూరి సైదారావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు ,రాపర్తి శరత్,మందూరి ప్రసాద్ ,దొడ్డ నగేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# మారుమోగిన శ్రీ కోదండరాముడు కళ్యాణం



**చింతకాని ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి)**

శ్రీరామనవమి వేడుకలతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు .నాగులవంచ రామసముద్రము చెరువు దగ్గర ఉన్న కొత్త రాముడు దేవాలయము లో శ్రీరామనవమి వేడుకలుఘనంగా జరిగినాయి. పీటలపై అంబటి రాజేంద్రప్రసాదు, శ్రీలక్ష్మి దంపతులు, బైరు నాగరాజు దంపతులు, బేలికొండ నాగరాజు దంపతులు,పంది రాజేష్ దంపతులు కూర్చున్నారు .పురోహితులు రాళ్ల బండి వెంకట రామ శాస్త్రి, అరుణ్ శాస్త్రి వేదమంత్రాల మధ్య కళ్యాణం ఘనంగా నిర్వహించినారు. వేల సంఖ్యలలో పాల్గొన్న భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేసినారు .దాత రాయపుడి వెంకట రామారావు ని ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో పూజారి వెంకట రామగిరి శాస్త్రి,ఎంపీటీసీ సభ్యులు నాగరత్నం , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య , గ్రామ పెద్దలు వంకాయలపాటి లచ్చయ్య,అంబటి వెంకటి, సామినేని బాబురావు, చిలువేరు సైదులు, నెల్లూరు రమేష్,వంకాయలపాటి సత్యనారాయణ ,తోటకూరి

వెంకట నరసయ్య ,మునుగుంట్ల సుబ్బారావు , ఆలస్యం రవి, అంబటి సైదేశ్వర రావు, అంబటి లచ్చయ్య ,అంబటి సత్యనారాయణ ,తోటకూరి చిన్న ,తుమ్మలపల్లి వెంకట్రావు, కోలేటి నాగేశ్వరరావు, స్వావినేని అప్పారావు, కూచిపూడి రామారావు,అంబటి రాజేంద్ర ప్రసాదు ,కందిమల్ల రామారావు,కందిమల్ల వీరబాబు ,కంబము సత్యం,అనగాని వీరయ్య ,మద్దినేని వెంకటేశ్వర్లు,బైరునాగేశ్వర%జ%రావు ,సిలువేరు వెంకన్న, అన్నగాని మంగయ్య , జొన్నలగడ్డ సందీప్ రెడ్డి , కూచిపూడి చంద్రయ్య, బైరు వెంకటేశ్వర్లు ,కందిమల్ల పుల్లయ్య ,బైరు లక్ష్మణరావు, ముప్పడి వెంకటేశ్వర్లు, పరిటాల లింగయ్య, పసుపులేటి శ్రీనివాస్ రావు ,నం జాల నరసింహారావు,బైరు.రామయ్, బైరు.నాగరాజుభారీ సంఖ్యల్లో భక్తులు హాజరైనారు .



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

**బోనకల్, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి:**



మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణం సందర్భంగా మండల వ్యాప్తంగా గల రామాలయాలలో సీతారామ కళ్యాణం వైభవపేతంగా జరుపుకున్నారు.సీతారాముల కళ్యాణం తిలకించడానికి ఆయా గ్రామాల భక్తులు గ్రామ పెద్దలు వేకువజామునే స్థానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో సీతారామ కళ్యాణంలో పాల్గొన్నారు.శ్రీ సీతరామచంద్ర ఆలయంలో సీతారామ కళ్యాణం జరిపించుటకు పీటల మీద కూర్చున్న దంపతులు స్వామివారి కళ్యాణాన్ని, వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాలతో భక్తిశ్రద్ధలతో,వైభవంగా జరిపించారు, సీతారామ చంద్ర స్వామి తలంబ్రాలను కిలారు రామకోటేశ్వరరావు సమర్పించారు.కళ్యాణ%శీ% అనంతరం ఆ యొక్క అక్షింతలు అందరూ తమ తలపై చల్లుకొని తమ కోర్కెలు నిరావేరాలని భక్తితో వేడుకున్నారు.అనంతరం పులిహోర ప్రసాదాన్ని భక్తులందరికీ అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు, భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:**

మండలంలోని మీనవోలు గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా కనులు పండుగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఉదయం ప్రాత:కాల సమయమున మంగళ వాయిద్యాలతో ఆలయంలో మావిడకు తోరణాలు కట్టారు. తదుపరి మంగళ వాయిద్యాలతో సీతారామచంద్రమూర్తికి పట్టు వస్త్రాలు, పెళ్లి పీటలు, గరిగముంత, బాసికాలు, మంగళ సూత్రాలు తీసుకొచ్చారు. శాస్త్రముగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపారాధనలు, శ్రీ రామచంద్రస్వామిని వరునిగా, సీతమ్మ తల్లిని వధువుగా పూజించి దేవస్థాన అర్చకులు కాశ వజ్జుల రాము చే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం రమణీయంగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా జరిపించారు. విచ్చేసిన భక్తులకు వేసవి తాపం దృశ్య మంచినీరు అందించినారు. విశేషముగా అందరికీ అన్న ప్రసాదము వితరణ చేసినారు. రామరసం అను పిలవబడు పానకం పంపిణీ చేసారు. సాయంత్రం ఆరు గంటల నుండి గ్రామ సేవగా వాహనంపై సీతారామచంద్రస్వామి వారిని ఊరేగించినారు. ఈ కార్యక్రమానికి బజరంగ్ దళ్ సభ్యులు విశేష సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో శీలం అంజిరెడ్డి, ముక్కర సంజీవరెడ్డి, కుడుముల మధుసూదన్ రెడ్డి, బజరంగ్ దళ్ సభ్యులు పురం వెంకటరమణ, యన్నం ప్రకాష్ రెడ్డి, పసుపులేటి రామకృష్ణ, కాసిన ఉపేంద్ర, బొగ్గుల సుధాకర్ రెడ్డి, కుడుముల అశోక్ రెడ్డి, అంకాల్ రెడ్డి గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఈనెల 18 నుండి 25 వరకు ప్రజలకు సాధారణ పని సమయములలో మార్పులు ఉంటాయి జిల్లా కలెక్టర్.

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.**



సాధారణ లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని ఈ నెల 18న నోటిఫికేషన్ రానున్నందున ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 18 నుండి 25 వరకు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు చేపడతారు. కలెక్టరేట్ కు దరఖాస్తుల సమర్పణకు వచ్చే ప్రజలు దీనిని గమనించాలని, పై తేదీలలో సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు మాత్రమే కలెక్టరేట్ కు దరఖాస్తుదారులు రావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని, మిగతా సమయాల్లో కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వేడుకల్లో పీటలపై కూర్చున్న కటికి కిరణ్ కుమార్ దంపతులు

**తల్లాడ, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో శ్రీ సీతారామ దేవస్థానం ఆలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యూత్ అధ్యక్షులు కటిక కిరణ్ కుమార్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా జరిగింది. భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగులవంచలో భారీ అన్నదాన కార్యక్రమం.

**చింతకాని ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని నాగులవంచ గ్రామములో రామ సముద్రం చెరువు దగ్గర ఉన్న కొత్త రాముడి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భముగా భారీ అన్నదాన కార్యక్రమము నిర్వహించినారు. వివిధ రకాల వంటలతో రుచికరమైన భోజనములు వేల సంఖ్యలలో హాజరైన భక్తులకు అందించగా, నిర్వాహకులు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చక్కటి కార్యక్రమము నిర్వహించినారు. కార్యక్రమంలో పూజారి వెంకట రామగిరి శాస్త్రి,రాయపుడి వెంకట రామారావు,ఎంపీటీసీ సభ్యులు నాగరత్నం , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య , గ్రామ పెద్దలు వంకాయలపాటి లచ్చయ్య,అంబటి వెంకటి, సామినేని బాబురావు, చిలువేరు సైదులు, నెల్లూరు రమేష్,వంకాయలపాటి సత్యనారాయణ ,తోటకూరివెంకట నరసయ్య ,మునుగుంట్ల సుబ్బారావు , ఆలస్యం రవి, అంబటి సైదేశ్వర రావు, అంబటి లచ్చయ్య ,అంబటి సత్యనారాయణ ,తోటకూరి చిన్న ,తుమ్మలపల్లి వెంకట్రావు, కోలేటి నాగేశ్వరరావు, స్వామినేని అప్పారావు,కూచిపూడి రామారావు,అంబటి రాజేంద్ర ప్రసాదు ,కందిమల్ల రామారావు,కందిమల్ల వీరబాబు ,కంబము సత్యం,అనగాని వీరయ్య ,మద్దినేని వెంకటేశ్వర్లు,బైరునాగేశ్వర%జ%రావు ,సిలువేరు వెంకన్న, అన్నగాని మంగయ్య , జొన్నలగడ్డ సందీప్ రెడ్డి , కూచిపూడి చంద్రయ్య, బైరు వెంకటేశ్వర్లు ,కందిమల్ల పుల్లయ్య ,బైరు లక్ష్మణరావు, ముప్పడి వెంకటేశ్వర్లు, పరిటాల లింగయ్య, పసుపులేటి శ్రీనివాస్ రావు ,నం జాల నరసింహారావు,భారీ సంఖ్యల్లో భక్తులు హాజరైనారు .



# అత్తమామల వేధింపులు తాళలేక ఇంటి ముందే కోడలు నిరసన

**బోనకల్, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:**



తన భర్త చనిపోయి నెల రోజుల గడవక ముందే అత్తింటి వేధింపులు తాళలేక మండుటెండలో మంగళవారము వారి ఇంటి ముందే కూర్చొని తనకు న్యాయం చేయాలంటు సుమారు రెండు గంటల పాటు ఎండలో కూర్చున్న ఘటన పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో చోటచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని బోస్ బొమ్మ సెంటర్ లో కూల్ డ్రింక్స్ వ్యాపారం చేసుకుంటు బండి యాకోబు నివాసం ఉంటున్నాడు.యాకోబుకు ముగ్గురు కుమారులు సంతానం ఉన్నారు.అతని రెండవ కుమారుడు బండి సురేశ్ ఇటివలే రైలు ప్రమాదంలో అనుమానాస్పదంగా మృతీ కూడా చెందడం జరిగింది.ఇదిలా ఉండగా తన భర్త కర్మ జరిగిన తరువాత నుంచి అత్తింటి వేధింపులు తాళలేక పోతున్నానని బండి రచన కన్నీటి పర్యంతమైంది.ఖమ్మం పట్టణానికి చెందిన కిల్లా సుబ్రమణ్యం కుమార్తె బండి రచన ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని హార్టికల్చర్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది.ఆమెకు యాకోబు రెండవ కుమారుడు సురేశ్ తో ఫిబ్రవరి 23న,2022 వ సంవత్సరంలో వివాహం జరిగింది.వారి వివాహం అనంతరం కొన్ని రోజుల వరకు అన్యోన్యంగా ఉంటూ వచ్చారు.కొన్ని నెలల తరువాత అత్తమామలు బండి యాకోబు, విజయకుమారి, బావ చిరంజీవి,తోటి కోడలు క్రిష్ణ ప్రియాంకల జోక్యంతో వారి కుటుంబంలో కలహాలు చెలరేగాయి.రచనది తమ మతం కాదంటూ అనేక విధాల వేధించే వారిని వాపోయింది.తన యొక్క అత్తమామలు, బావ,తోటి కోడల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది.తన భర్త బ్రతికి ఉండగా అతనికి,వారి సోదరుడికి మధ్య ఆర్థికపరమైన లావాదేవీలు విషయంలో వివాదాలు జరిగేవని తెలిపింది.తన సూరిటీతో సుమారు వివిధ బ్యాంకుల్లో 35 లక్షల రూపాయల మేర లోన్లు తీసుకొని వ్యాపారానికి ఉపయోగించారని తెలిపింది.తన భర్త మరణ అనంతరం అత్తమామలు తనని డ్యూటీకి వేళ్ళు సమయంలో తన హ్యాండ్ బ్యాగు,బెడ్ రూమ్ లోకి వచ్చి నా కుమారుడి యొక్క లాప్ టాప్,ఛార్జర్ కనిపించడం లేదు నీవే దొంగిలించావు అంటూ తనని ప్రతీ రోజు వేధిస్తూ తనపై దొంగతనం నెపం మోపుతున్నారని తెలిపింది.తాను ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో తన తోటి కోడలు బండి కృష్ణ ప్రియాంక,అత్త విజయ్ కుమారి కలిసి తన మొహంపై దిండుతో నొక్కి చంపే ప్రయత్నం చేసినట్లు ఆమె తెలిపింది.తన భర్త చనిపోయిన దగ్గర నుంచి నా కుమారుడు నిన్ను చేసుకోవడం వల్లే చనిపోయాడంటూ అత్తమామలు ప్రతిరోజు మానసికంగా వేధించే వారిని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఇంటికి వచ్చిన వారి యొక్క బ్యాగులు చెక్ చేసేన తరువాతే వారిని లోనికి అనుమతించే వారని ఆమె తెలిపింది.తన భర్త కూడ తాను డ్యూటీ కి వెళ్లాలంటే తనతో పాటు అతను వచ్చేవాడని ఒకవేళ అతను రాని సమయంలో నేను డ్యూటీకి వెళ్లే సమయంలో అతనికి గూగుల్ లొకేషన్స్ తో ఫోటోలు పెట్టమనే వాడని కూడ తెలిపింది.సురేశ్ ఖమ్మం పట్టణంలోని ముస్తఫా నగర్ నందు ల్యూమినస్ బ్యాటరీ షాప్ నడిపిస్తూ ఉండేవాడని ఆమె తెలిపింది.అత్తింటి వేధింపులు తాళలేక తాను రోడ్డుపై వచ్చి కూర్చున్నట్లు ఆమె తెలిపింది.తననీ చంపితే తన ద్వారా తీసుకున్న 35 లక్షల రూపాయల లోన్ అమౌంట్ మాఫీ అవుతుందనే ఎత్తుగడ వేసి తనని చంపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపింది.ఏమీ జరిగిందో ఏమో కానీ తన భర్త సురేశ్ ట్రైన్ ప్రమాదంలో దుర్మరణం చెందడం పట్ల తనకు అనుమానం ఉందని,అతను చివరిగా ఎవరితో ఫోన్ మాట్లాడాడో ఫోన్ కాల్ లిస్ట్,రికార్డ్ బయట పెట్టాలని,అలాగే తన అత్తమామలు,బావ చిరంజీవి,తోటి కోడలు క్రిష్ణ ప్రియాంక నుంచి తనకు ప్రాణ హాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు రచన తెలిపింది.తన బిడ్డ నడి రోడ్డుపై మండుటెండలో ఉండటం చూసిన తండ్రి సుబ్రమణ్యం,ఆమె తల్లీ,సోదరిలు చూసి కన్నీటి పర్యంతమైయ్యారు.

# చోరీలకు గురవుతున్న సెల్ ఫోన్స్.

## గ్రానైట్ కార్మికుల టార్గెట్ గా సెల్ ఫోన్స్ ఎత్తుకెళుతున్న దుండగులు.

**ముదిగొండ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రమైన ముదిగొండ పారశ్రామిక ప్రాంతంలో వివిధ గ్రానైట్లో పనిచేస్తున్న వలస కార్మికుల సెల్ ఫోన్స్ చోరీ చేయటమే టార్గెట్ గా పెట్టుకొని దొంగలు అర్ధరాత్రి వేళ ఫ్యాక్టరీలో చొరబడి కార్మికుల సెల్ఫోన్నును ఎత్తకెలటం గమనార్హం.సిరి రాక్స్ గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల నాలుగు సెల్ఫోన్లను బుధవారం దొంగలు అపహరించకపోయారు.గత నెల 30న జగదాంబ గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల మూడు సెల్ ఫోన్స్ దుండగలు ఎత్తుకెళ్లిన విషయం విధితమే.గ్రానైట్ ఫ్యాక్టరీలోనే సెల్ ఫోన్ల కోసం వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులు దీంతో కార్మికులు లబోదిబోమంటున్నారు.

# అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం.

## పలు దేవాలయాల్లో శ్రీరాముని కళ్యాణం.

**ముదిగొండ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)**



మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పలు దేవాలయాల్లో శ్రీరామనవమి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ పూజారి మునగలేటి రమేష్ శర్మ బుధవారం శ్రీరాముని కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భక్త ప్రజానీకం నూతన వస్త్రాలు ధరించి ఆలయాలను సందర్శించి సీతారామ కళ్యాణం కళ్యాణంలో పాల్గొని తిలకించారు.ఈసందర్భంగా స్వామివారును దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రజలందరకు వడ్డించారు.

# శ్రీరామనవమి ఉత్సవాలు - వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.**

చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు "అభిజిత్ముహుర్తంలో" శ్రీరామచంద్రమూర్తి దశరథుని కుమారునిగా జన్మించినట్లు వాల్మీకి రామాయణం తెలుపుతున్నది, అందువల్ల ఈ పుణ్యదినమును మనం అనాదిగా "శ్రీరామనవమి" పండుగగా జరుపుకుంటున్నాము!

రామ కళ్యాణం :

అలానే శ్రీరాముని కళ్యాణమూ, రాముడు రావణుడిని వధించి దిగ్విజయంగా అయోధ్యకు వచ్చినది కూడా ఈ "శ్రీరామనవమి" నాడే! మరునాడు అనగా దశమినాడు శ్రీరామ పట్టాభిషేకము.

ఈ రోజున తన శక్తి కొలదీ ప్రతీ వారూ సీతారామ భరతశత్రుఘ్నుల విగ్రహ మును గాని, పటమును గాని పెట్టి, పూజ చేయాలి! కనీసం హనుమత్సమేతుడుగా సీతామాతతో సహితుడైన శ్రీరామచంద్రమూర్తిని పూజించవలెను. పీఠం పైనగాని పూజా మందిరంలోగాని కడిగి పసుపు రాసిన పీటవేసి, దానిపై బియ్యం పిండితోనూ, కుంకుమ తోనూ అలంకరించి పీట మధ్యన చందనముతో అష్టదళ పద్మమును వ్రాయాలి. దానిపై ఒక కొత్త బట్టను (తెల్లని పట్టుపంచె) పరచి, బియ్యముతో 'స్టండిలము' ఏర్పాటు చెయ్యాలి! ("స్థండిలము" అనగా నలుచదరముగా పీటపై బియ్యము పోసి అర అంగుళము మందంగా బియ్యాన్ని చదునుగా ఏర్పాటు చేయడం)'

దాని మధ్యంలో కలశమునూ, దానిపై కొబ్బరికాయనూ అమర్చి, ఎర్రని పట్టుగుడ్డలు (లేక కొత్త జాకెట్టు గుడ్డను) కిరీటంలాగా పెట్టాలి. ఈ 'కలశం' వెండి దైనా రాగిదైనా, కంచుదైనా మంచిదే. దీనికి చందనముతోనూ, కుంకుమతోనూ, పసుపుతోనూ బొట్లు పెట్టి అలంకరించాలి! బియ్యం, పంచ వల్లవములు, మామిడాకులు, రావిదళములను, రేరుడు (వీలైనన్ని రకములు యధాశక్తి తెచ్చి) కలశంలో వెయ్యాలి! కలశము గంధ పుష్పాక్షతలతో పూజించి- కలశం చుట్టూ అష్టదిక్పాలకు లనూ, నవగ్రహములనూ, "అధిదేవతా - ప్రత్యధిదేవతా" సహితముగా ఆవాహన చేసి 'మండపారాధన' చేయాలి. పూజా మండపమునకు నాలుగు ప్రక్కలా అరటి పిలకలు, లేత చెరకుగడలూ కట్టి పూలతోనూ, మామిడాకులతోనూ అలంకరించాలి. పూజ జరిగే పందిరికి స్తంభాలు కొబ్బరిఆకులు అరటిబోదెలు కట్టి, మామిడితోరణాలతో అలంకరించాలి. తర్వాత పురుషసూక్త సహితముగా శ్రీరామచంద్రమూర్తిని సపరివార సమేతముగా పూజచేయాలి. 'రామాష్టోత్తర శతము', 'సీతాష్టోత్తర శతము', 'ఆంజనేయాష్టోత్తర శతము' చదువుతూ తులసి, మారేడు, తమలపాకులతో ఒక్కొక్క నామంతో పూజించాలి. తులసితో రామచంద్రుని, మారేడు దళములతో సీతాదేవిని, తమలపాకు లతో ఆంజనేయుని పూజించి, శ్రీసూక్త పురుషసూక్తములూ, విష్ణుసహస్రనామము పఠించవలెను. రామాయణంలోని "శ్రీరామపట్టాభిషేకసర్గ" (రామాయణం పారాయణ చేయని పక్షంలో) ను చదువవలె.

నైవేద్యం :%-% చక్కెరపొంగలి, మామిడిపండ్లు, చెరకుముక్కలూ పానకము, వడపప్పుతో నైవేద్యమిచ్చి కర్పూరహారతిని ఇవ్వాలి. ఆసక్తి కలిగినవారు 'చైత్ర నవరాత్రులు' అనగా సంవత్సరాది నుంచి ప్రారంభించి, నవమి తిథివరకు ఈ రీతిగా పూజించవచ్చు! దశమి రోజున కల్యాణం, పట్టాభిషేకం జరిపించవచ్చు! శ్రీరామ నవమి పండుగ, పునర్వసు నక్షత్రంతో కలిసినప్పుడు అదిమహా పర్వదినమే! అటువంటి పుణ్య సందర్భం ఏర్పడినప్పుడు, రాత్రి జాగరణ, (శ్రీరామనామం జపం గాని, నామసంకీర్తన గాని) లేదా రామాయణం పారాయణ గాని చేయాలి.

శ్రీరామనవమి ఉత్సవాలు - వేడుకలు

ఈ పండుగ రోజులలో దేశమంతా పచ్చతోరణాలతో పందిళ్ళతో, దీపాల అలంకరణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరారుతుంది. ఈ పండుగనాడు పానకం, వడపప్పు, విసనకర్రలు పంచిపెడతారు. ఎర్రని నిప్పులు చెరిగే ఎండా కాలంలో వచ్చే ఈ పండుగనాడు చల్లదనాన్ని కలిగించే వీటిని పంచడంలో పరమార్ధ మెంతో ఉంది. వడపప్పు తిని, పానకం సేవించడం వల్ల జనులు ఎండల వేడినుండి ఉపశాంతి పొందుతారు. పసుపు, కుంకుమలతో అలంకరించి పూజించిన విసన కర్రలను పంచడమనేది మానవత్వాన్ని మేల్కొలుపుతొంది. తియ్యని పానకం తాగుతూ, తియ్యని రామకథా విశేషాలను తెల్సుకుంటూ ప్రజలు ఈ పండుగ సమయాల్లో ఆనందంగా గడుపుతారు.

శ్రీరామచంద్రుని స్మరించే వారికి ఏ చెడు గ్రహముల బాధలూ కలుగవు ఒక నానుడి తెలుపుతున్నది. "గ్రహబలమేమి? రామానుగ్రహబలముగాని!" అని కదా రామభక్తుడైన రామదాసు తన కీర్తనలో శ్రీరాముని కరుణను కీర్తించాడు.

రామసుధజి